# భామాకలాపము

## శ్రీ భాగవతుల సూర్యనారాయణశాస్త్రి

"శిల మింతయినా విరుగజాలను రా
శివదీక్షాపరురాలను రా"

పాట వినిపించేసరికి నాలో నేనే ఆశ్చర్యపోయేను! నిజమేమరి; చక్కగా సింగారించుకుని, చిక్కని చిరునవ్వు లొలకబోస్తూ పండరిపడతి సరాగంతో కులుకుతూ వుండాల్సిన సుందరి, ఆ వేళప్పుడూ, "శిల మింతయినా విరుగజాలను రా" అని పాడుతూ వుందంటే నాకే కాదు, ఎవరికైనా ఆశ్చర్య మనిపించక పోదు.

కాని అలా ఎందుకు పాడుతూవుందో మాత్రం అంతుకాలేదు. అడుగుదామా అంటే అసలే ఆవూరికి క్రొత్త. సరే, ఎలాగైనా తెలుసుకోలేక పోతామా అన్నధీమాతో అలా ఆలోచించుకుంటూనే, పూర్వ పరిచయమున్న కాంతం ఇంటికి బయలుదేరేను.

లోపలికి వెళ్తూనే సుందరి పాడుతూన్న విషయం చెప్పి కారణం ఏమిటో కాంతాన్ని అడిగేను.

"నాకూ సరిగా తెలీదు. అయితే నేం, ఆ పుణ్య కథ వాళ్ళమ్మచేతే పూర్తిగా చెప్పిస్తాను. రండి, వెళ్దాం" అంటూ కాంతం వాళ్ళింటికి దారితీసింది. నేనుకూడా మౌనంగా కాంతంతోబాటు కదిలేను.

అక్కడికి వెళ్ళేసరికి మాకు ముందుగా సుందరే కనుపించింది.

"సుందరీ! పండరిపడతి నువ్వు వెలుగేసి పాడుతూండగా బాబుగారు చూశారట, కారణం చెప్పమని అడిగేరు. కాని మీ అమ్మచేతే చెప్పించుదామని తీసుకొచ్చేను" అంది కాంతం.

సుందరి సమాధానం చెప్పేలోపుగానే పచ్చని పసినిమ్మపండు రంగు ఛాయతో, తెల్లగా ముగ్గుబుట్టలా ~~నెరసిన తలతో, పరమ తిమ్మలపాకులాంటి మొగాన్ని~~ పచ్చగా పసుపురాసుకుని. ఎర్రగా దమిడీ అంత బొట్టు పెట్టుకుని, కొబ్బరికాయ ముక్కల్లాంటి తెల్లని మడుపులు కట్టుకున్న అవ్వ మేమున్న చోటుకి వచ్చింది. వస్తూనే "రండిబాబూ! కూర్చోండి తప్పకుండా తమసందేహం నివృత్తి చేస్తాను" అంటూ మా కెదురుగా తివాసీమీద చాపిపట్టు వేసుకు కూర్చుంది.

ఆ వెనువెంటనే సుందరికి కనుసంజ్ఞ చేసింది అవ్వ. సుందరి లేచి లోపలికి తుర్రుమని పరుగెత్తింది; క్షణంలోనే తిరిగొచ్చింది. గంధపుగిన్నె, పన్నీరుబుడ్డి, అత్తరువు, అగరొత్తులతోబాటు కుంకుంపువ్వు, పచ్చకర్పూరం, జాజికాయ, జాపత్రి వగైరా సుగంధద్రవ్యాలతోకూడా చక్కలాకులు సున్నపు డబ్బీ, చుట్టలకట్ట పళ్ళెంలో పెట్టుకొని—ఆ పళ్ళెం అరచేతిలో పట్టుకుని—పునుగు, జవ్వాది, కస్తూరి, గోరోజనాదులున్న పాత్రను సుతారంగా మునివేళ్ళతో పట్టుకుని వచ్చి మా ముందుంచి కూర్చుంది.

వాళ్ళ కులాచారాన్ని గురుకుతెమ్ముకుని యథావిధిలాంఛనా లన్నీ అయ్యేక, మర్యాదప్రకారం తాంబూలం వేసుకుని, చుట్టముట్టించి, సావధానంగా కూర్చున్నాను.

కనురెప్పలకి పచ్చకర్పూరం, చేతులకి కస్తూరి అద్దుకుని, నోటినిండా తాంబూలం వేసుకుని అభయముద్రతో అవ్వకూర్చుంది. సుందరి, కాంతం ఆమెకి చెరోకవైపునా మర్యాదపాటిస్తూ మౌనంగా కూర్చున్నారు. అవ్వ చెప్పడాని కుపక్రమించింది.

"అబ్బాయిగారికి అచ్చెరువు కలిగినా అసలు కీలకం చెప్పక తప్పదు. అవధరించండి, ఆలకించండి!

"తళతళా మెరిసే తారకలు పైన, కలకలానవ్వే కలువలు కింద, అమరివున్న గొట్టాలమ్మ కొండకి ఒకవంక కోనలో, కొండవాలున. ఏటవారన, వెలసి ఆ దాపునున్న గుడిలో నిలచి, అన్నెం పున్నెం ఎరుగని కన్నెపడుచుల సౌశీల్యం, మన్నెందొరల మర్యాదలూ కాచి రక్షించుతూవుండే కళ్యాణ మంటపేశ్వరస్వామి వున్నాడంటే ఎప్పుడో వున్నాడని కాదు. మున్నూరేండ్లకాలంనుంచీ - ఆ గడ్డనే కాలూనుకుని - ఈనాటికీ అడనే వున్నాడు.

"కాని, ఇప్పుడా వూరికి ఆచాయలే లేవు; ఆ చాయలకి ఆలనాటి పోలికలే లేవు. ఆనాటి ఆ చిన్న వూరే ఈనాటి విస్సన్న పేట అని చెప్పితే నమ్మడానికి శక్యంకాని పరిస్థితి. అంతగా మారిపోయింది ఆవూరు.

"అవును మరి. కాలం మారిపోయింది; కాలంతో బాటు మనుష్యులు మారారు; మన సత్వాలు మారాయి; కనుక వూరుకూడా మారింది. కాని ఆ దేవుడు, గుడి మాత్రం ఏ కుసింతమూర్పూ చేర్పూ లేకుండా-కాదూ పోదూ అంటే కళతప్పి కొంత కగ్గుమాసేయి తప్ప-ఆలనాటి రూపురేకలతో అలానే నిలిచివున్నాయి.

"నిజమే—నిలిచివుండ కేం చేస్తాడు? ఆ కాలపు రోజులలో—మూపాను మేరని, కొకరచినపల్లాన్ని పాపమన్నదిలేక, భయమన్నదిలేక, కాపు కడుమజాతులు ఏ ఱ్ఱమీరి వుండని ఆ రోజులలో—రాజు కాని రాజు రాజ్యమేలుతూ వుండగా—అష్ట పుణ్యాలూ ఇష్ట భోగాలూ అనుభవిస్తూ వుండే దేవుడు, ఆ మారాజు కన్నుమూసేక ఆలనా, పాలనా లేకపోయేక అలా వుండకేం చేస్తాడు?

"డాబూ దర్పం ఎరగనివారూ, మాయా మర్మం తెలియనివారు అయిన మారాజు—రాచవారివల్ల రాజ్యంపొంది, రాజు కాని రాజై రాజ్యమేలుతూ వున్నా—కలిమి బలిమి చూసి గర్వపడక—నివాళులతో నీరాంజనాలతో నిత్యమూ నిత్యసువాసినులు తన కులగణాగులన్ని ఆరతులెత్తి కీర్తించినా, అలకించి వింతమాత్రాన్న గౌరోజనం లేక—రాజులకి, రారాజులకి గర్వం పోగొర్చి, నివ్వెరపోవార్చిన ఆ మారాజు కన్నుమూసిన తరువాతి కాలమూ, మనుష్యులతో బాటు ఆ దేవుడు, గుడి మినహాగా వూరుకూడా మారిపోయిందంటే ముక్కున వేలేసుకోడం అనవసరమే.

"అయితే, ఆనాటి కథలూ, కమామీషులూ చెప్పగా చెప్పగా వినగా వినగా ఆ చెప్పినవి, విన్నవి తలపునకు తెచ్చుకోగా, తలపోతలో రూపు నేర్పరచుకున్న ఆనాటి వూరు, ఆనాటి తీరు కళ్ళముందు కదలాడుతూనే వుంటాయి. ఆనాటి కళ్యాణపురమే ఈనాటి విస్సన్నపేట అని అవే రుజువుచేస్తాయికూడా.

"విస్సన్నపేటకి తూర్పున అరటి, మామిడి, పనస తోటలు-ఆ వెనక కొబ్బరితోట—అది దాటగానే జీలుగువనం—జీలుగువనం ప్రక్కనే తాటితోపు—తాటితోపు వెనుకని కలబంద, కసివింద, నాగజెముడు, బ్రహ్మజెముడు, రావణమీసాలు నాగేరా డొంకలతో నిండిన ఇసకపర్ర—ఇసకపర్ర తరువాత సముద్రం వున్నాయి. ఈ తరంపైపున, దక్షిణంవైపున చిరోక కొండవున్నాయి. పడమటివైపున పెద్దగిలూ, ఆ చేలమధ్యనుంచి ప్రవహిస్తున్న నది వున్నాయి. ఆనది ఈ తరపు కొండమీదనుంచి దక్షిణపు కొండదాకా ప్రవహించి, అక్కడినుంచి తూర్పుదిశగా మళ్ళి. కొండ చాలుమీదుగా ప్రవహిస్తూ పోయి తూర్పునవున్న సముద్రంలో కలుస్తోంది.

"మొత్తానికి తూర్పున సముద్రం. పడమట నది, ఈ తర దక్షిణదిశలలో కొండలు ఎల్లలుగా కలిగిన విస్సన్న పేట చూడడానికి కోట గుమ్మంలాగ వుంటూండేది. ఆ కోటకి కిరీటం లేని రాజు విస్సన్న పంతులు.

"ఆయన సకల విద్యావేత్త. సర్వశాస్త్ర పారంగతుడు; అంతే కాదు యజన యాజన అధ్యయన, అధ్యాపన, దాన ప్రతిగ్రహాత్యాది షట్కర్మ నిరతుడు; యమని యమనిష్ఠాపరుడు; జంతిపప్పంపన్నుడు.

"విస్సన్న పంతులు గారి గుణవిశేషాలు విని వరాజా వీర వేంకట రాఘవేంద్ర మహారాజులుంగారు ఒకసారి వారు విస్సన్న పేట సమీపప్రాంతంలో వుండగా—గ్రహణకాలం సమీపించడంచేత-అక్కడ వున్న సాగరసంగమం దగ్గర సంకల్పం చెప్పకుని కల్యాణపుర అగ్రహారపు జమీందారీని విస్సన్న పంతులుగారికి ధారదత్తం చేసేరు. నాటినుంచి కళ్యాణపురం విస్సన్న పంతులుగారి పేరిట 'విస్సన్న పేట' పేరుతో చలామణీ అవుతూ వచ్చింది. కాని విస్సన్న పంతులుగారు మాత్రం యథాపూర్వకంగా తను జప తపాదులు ఆదరించుకుంటూ వుండేవారు. జమీందారీ నిర్వహణం ఆయన సోదరులు చూసుకుంటూ వుండేవారు.

"ఆ కోటకి చెంది, ఆ వంశాన్ని పుటి విస్సన్న పంతులుగారి పేరు పెట్టుకున్న విశ్వంభరంగారు సాక్షాత్తు సార్థకనాములై వుంటూ ఆ అగ్రహారం మొత్తాన్నున్న వెయ్యినొక్క గడప పొయ్యి రజెయ్య నక్కర లేకుండా విలుబడి చేస్తూ వుండేవారు.

"ఆయన కాలంలోనే జరిగింది ఈ విశేషం. అదేమిటనగా—

"గంధంవారి చిన్నది గజ్జకట్టిందంటే పందెం వేసి వెలిగే ఆటకూతురుగా, ఈ గడ్డను కొంగుకొదా, ఈ సీమలోనూ, ఆఖరుకి ఈ దేశంలోనూ కూడా లేదనే చెప్పాలి.

"ఆ చిన్నదాని రూపురేకలు చూసి, చూసు సొగసుకి చొక్కి చిక్కిన మనసు. దక్కి బాగా ముక్కో లేక చిన్నదాని పొందుతో భువిలో నే దివి వెలయిచ్చునని భూపతులవారి బిడ్డకు, శ్రీపతులవారి సింగడు రాజా ముశ్నసులాన్ పంగరభీమ రంగారాయబహద్దూరువారు తలపోసేరు, తపించేరు.

"ఆ చిన్నదాన్ని తలచి, తలపుతో తలచి, తలపుతో తపించి, తపనతో నిలచి పిలచేరు. అయితే వూరికనే పిలచారా? కాదు. పిలుపుతోబాటు బంగారు, బాల దొడ్డుముత్యాలమే కాకుండా పచ్చపట్టు, పాలపట్టు, పొన్నాడపట్టు, కొర్నాటపట్టు, జిలుగుపట్టు, క్షీరాబ్ధిపట్టు, శ్వేతంపుపట్టు మొదలయిన సముస్తరకాల పట్టుబట్టలతో సర్వవిధాలయిన చీనీ చీనాంబరాలు జత కూర్చి—వాటికిట్టు వనిత లందరికి పాడిపసువులతో కూడా వాసిగా కొన్ని లంపి,—ఏడువారాల నగలతో ఏలికసానిగా వుంటూ తన వెలుబడి చేసుకోవల సిందిగా చిన్నదానికి విన్నపాన్నంపించారయ్యా!

"అయితే, చిన్నదానితల్లి అందుకు 'ఊఁ' అన లేదు. పోనీ కాదా 'ఊహూఁ' అనీ అనలేదు. కాళ్లదగ్గర కొచ్చిన కల్యాణాలని కళ్లకద్దుకుని స్వీకరించింది.

"ఏలినవారు ప్రేమాభిమానాలతో పంపిన కానుకలు పుట్టింటి ఆడబడుచు పసుపుకుంకుమల్లాగా స్వీకరించింది. 'అయితే ఒక విన్నపం: ఏమనగా, బలము లేకపోయినా కలిమిగలిగినచోట—కులహీనమైనా సరే, గుణహీనం కానిచోట—కళలలో ఘనత, కళ్లలో మమత కలిగుండి, వంశాచారాలు పాటించడంలో హింపలేనిచోట—మనువుకూర్చి, తనువు చేర్చి, ధన్యను చేయుమని చిన్నదాని వేడుక. పగలేక సెగలేక ఒప్పుని గుర్తించమని కోరిక' అంటూ ప్రభువులవారికి వర్తమాన మంపించింది చిన్నదానితల్లి.

"వర్తమానం అందుకున్న ప్రభువువారు వైనం తెలుసుకురమ్మని హితుడూ, పురోహితుడూ అయిన భూసురవర్యుని పంపించేరు.

"ఆ భూసురుడు వచ్చి చిన్నదాని తల్లితో— 'పుట్టింటి ఆడపడుచు పసుపుకుంకుం పుచ్చుకున్నందుకు ప్రభువులవారు సంతోషించేరు. అయితే మేనకోడలిని చేసుకోడానికి సిద్ధంగా వున్నప్పుడు నిశ్చితార్థం ముట్టలేదని కించపడుతున్నారు. జాగుసేయక ఆ ముచ్చట తీర్చవమ్మా!' అని చెప్పేడు.

'ప్రభువు లానతి శిరసావహించడానికి ఎప్పుడూ సిద్ధమే. కాని మేనకోడలు కాదుకదయ్యా!' అంది చిన్నదాని తల్లి.

'అయితే కూతురు వరుసన్న మాట! ఇక నేం... కూతురి వరుస కూర్చనమ్మ నే, పెళ్ళికూతురి వరుస!' అన్నాడు బ్రాహ్మణుడు.

'కాదయ్యా బాపడా! చెల్లెలి వరుస చెప్పరాదు తల్లి వరుస తలవరాదు; చెప్పరాని వరుస గనుకనే మనువు మాడమని మనవి చేసుకున్నాను.'

"ఈ రకంగా సంభాషణాదికాలు జరిగిన వెనుక అతడు వెళ్లి ప్రభువులవారికి విషయాన్ని విన్నవించుకున్నాడు.

"ఆ వెంటనే రాజగురువుని మహామంత్రిని పిలిపించి ప్రభువువారు వారితో ఆ విషయమై మంతనాలాడేరు.

"'నిజమే ప్రభూ! ఆ చిన్నది మీకు సోదరి. అయితే ఒకటె—ఆ మెయ్యాత్రం చిన్నదానికి కన్నతల్లీ కాదు, కొన్నతల్లీ కాదు. ఇదొక్కటే మాకు తెలిసిన రహస్యం. కాగా, జ్ఞాతులకారణంగా తమ జన్మరహస్యము వెలిబుచ్చడానికి సమ్మతించక మహారాజ్ఞి ఆత్మహత్య చేసుకున్నారు. అదే రీతిగా ప్రభువులు వారు ప్రాణత్యాగం చేస్తూ తమరహస్యం మినహా యావద్విషయాలు చెప్పి చనిపోయేరు. కనుక చిన్నదానికి సంబంధము చూడటం శ్రేయస్కరమే మహాప్రభూ!' అని మహామంత్రులు సెలవిచ్చారు.

"'అయితే అందుకు తగిన వరుడో?' అని ప్రభువువారు ప్రశ్నించారు.

"'ఉన్నాడు ప్రభూ! ఉన్నాడు. సాహసి, సహిష్ణు—జిజ్ఞాసువు, శ్రద్ధాళువు—కర్మిష్ఠి, కరుణ స్వభావుడు—బంధుసారథి, బహుజనప్రియుడు—దానశీలి, గానలోలుడు, కళావేత్త, విద్యలనిధి అయిన కళ్యాణపుర ధీశ్వరుడు విశ్వంభరుడు చాలా యోగ్యుడయిన వరుడు. కానీ...'

"'ఏమిటి గురుదేవా! సంకోచిస్తున్నారేమి?'

"'ఆ సద్గుణఖని సంపన్న గృహస్థే! ఇందుకు సమ్మతిస్తాడా?'

# భామాకలాపము

"సంస్థానానికి చెందిన జమీందారులేకదా! అధికారికంగా శాసిస్తాం; అలాగని అనుకుందాం."

"నిత్యం అలాగే కానివ్వం."

"ఈ ప్రకారంగా మంగళవాలు జరిపినమీదట రాజమర్యాదతో రంగాజమ్మని కదిలించి లాంఛనప్రకారం లగ్నపత్రిక పంపించేరు ప్రభువువారు.

"విశ్వంభరంగారు అవుననలేరు, కాదనలేరు అధికారపూర్వకంగాను, ఆదరపూర్వకంగాను ఇచ్చిన మహారాజశాసనాన్ని మన్నించేరు.

"ఇక నేం — నవసంప్రదాయం ప్రకారం కత్తికి బాసికం కట్టించేరు; కులాచారం పాటించి కులపెద్దచేత కంఠాన్ని కుత్తిగంటు కట్టించేరు; తప్పెటమేళాలు, మేళతాళాలు బాజాభజంత్రీలతో వెల్లగొడుగులు వేసి పల్లకీ పట్టించి కత్తిని కళ్యాణపురానికి పంపించేరు.

"కానీ, రాజాజ్ఞని మన్నించేరు; రాచమర్యాదని పాటించేరు తప్ప విశ్వంభరంగారు కత్తిని కన్నెత్తయినా చూడలేదు. పరికదా అటు పిమ్మట కూడా ఈ సంఘటన జరిగినట్టుగా జ్ఞాపకమైనా వుంచుకోలేదు. కారణం?

"ఆ రెండు విధాలయిన ఆచారాల ప్రకారం కత్తికి బాసికం, కంఠాన్ని కుత్తిగంటు కట్టినట్టే మూడవ ఆచారం ప్రకారం మనుగుడుపుల నిమిత్తం విశ్వంభరంగార్ని అక్కడికి తీసుకువెళ్ళేరు. విందు వినోదాలతో, నృత్యగానాలతో రాత్రి చాలా ప్రొద్దుపోయింది. సుమారు రెండుజాముల నిశి అయింది, అందువల్ల చిన్నది సంప్రదాయం పాటించింది. విశ్వంభరంగారు ఈ సంఘటన మూలంగా విముఖులైనారు.

"అంతే కాకుండా అదివరకే చిన్నదాని నాట్యవిద్యా నైపుణ్యం గురించి కర్ణాకర్ణిగా విన్నారు విశ్వంభరంగారు. పైగా వారు యతికూటంతో యాత్రాసంచారం చేస్తున్న సమయంలో — పదాల పారిజాతం, జావళీల జానకి, అష్టపదుల అమృతవల్లి, తరంగాల తాయారు, పెద్దాపురం పంకజాక్షి, పిఠాపురం సౌభాగ్యం, సాలూరు సామ్రాజ్యం, మాడుగుల మాణిక్యం, బద్దాం సుబ్బలక్ష్మి, కోటె లింగమణి, రాజోలు రత్నాంగి, మైసూరు మోహనాంగి, దక్షిణాది నాంచారి, ఉత్తరాది ఊర్వశి మొదలయిన నర్తకాగ్రేసరిణీ నాట్యవిద్యాపాటవంతో ఆ చిన్నది దిగ్విజయం చేయడం అనేక పర్యాయాలు ప్రత్యక్షంగా చూశారు. దానాదీనా విశ్వంభరంగారు చిన్నదాన్ని లక్ష్యపెట్టలేదు.

"ఏడాది గడిచినా విభునివారికి దయరాక పోవడాన్ని చిన్నది తల్లడిల్లింది. తల్లికి చెప్పింది. కళ్యాణపురానికి కమ్మరాసి పంపించింది. అందులో ఇలా వుంది.

'మోహంబునగారిన గేహంబులోన
కొనుగు విగిలిన కాంత కమనీయమూర్తిను
తన మనఃపీఠిపై నిను కూర్పు నిల్పి
నిను దివ్యనామముల్ తలపోయుచుండి
నిమిషమొక యుగముగా నెలగ గడిపేను
అని సత్య చేటితో విన్నవించేను'.

"ఆ కమ్మనందుకుని కనికరంతో విశ్వంభరంగారి దేవేరి ఆ విషయాన్ని ఆయనకి నివేదించింది.

"ఆ సమయానికి తల్లితోను తగిన పరివారంతోను మేనాలో వచ్చిన చిన్నది తెరవెనుకనుండి సంభాషణ వింటూవుంది. విశ్వంభరంగారు తన మనస్సులో విషయాన్ని దేవేరి కెరింగించారు.

"'క్షమించాలి. వాసిగలవారు కంఠమర్యాదలు పాటించడాన్ని తప్పుపడ్తారని భావించలేదు నేను. నే కళలతో కావ్యాలు, విద్యలతో విద్యలూ నేర్పించడమే కాకుండా కులవిద్య నాట్యాన్నికూడా నేర్పించేను. కులాచారం ప్రకారం, గజ్జెపూజ సంబరం, పైటసంబరం జరిపించినట్లుగానే కులపెద్దచేత కుత్తిగంటు కట్టించేను. కాదూ పోదూ అంటే విద్య నేర్పినందుకు దిగ్విజయంచేసింది; దేశానికి తన విద్యాపాటవం చూపించింది. ఇందులో అపచారమే వుంది అనుకుంటే ఆ తప్పు నాది కాని, చిన్నదానిది కాదు' అని చిన్నదాని తల్లి మనవి చేసింది.

"'మరి మనుగుడుపులనాటి సువ్వాలోకి?' విశ్వంభరంగారు ఎదురుప్రశ్న వేశారు.

"'అజ్ఞానం, పసితనంవల్ల ఆచారాన్ని పాటించింది తప్ప తప్పు తెలుసుకోలేక పోయింది. అది తెలిసినమీదట మన్నించాను కూడా' అంది చిన్నదాని తల్లి.

"అయినప్పటికీ, అమ్మా! మహాప్రసాదం తల్లీ!" అని విశ్వంభరంగారు భక్తితో అన్నారు.

"అదిష సమాధానం చెప్పేలోగానే 'అమ్మా! మచ్చొస్తే అన్నాలు దమ్ము లేగాని ఇన్నాటికొమ్ముల కష్టో' అని తెరలోపలినుండి కమ్మని కంఠంతో పల్కింది చిన్నది.

'అంగుళ సాక్షి?'

'అగ్ని సాక్షి?'

'ఇటు పైన?'

'తన పాదసాక్షి'

"ఈ సంభాషణ జరిగినమీదట విశ్వంభరగారు చిన్నదాన్ని మన్నించేరు.

అప్పుడా చిన్నది—పచ్చలపతకం, రత్నాల హారం, అరచేతిపద్మం, బొడ్డున మాణిక్యం, కళ్ళకి కెంపులు, మకరకుండలాలు, బంగారపు తోకుడు దగ్గిరా సర్వాభరణాలు కళ్యాణ ముంపు పెళ్ళికి సమర్పించి—ఆ స్వామి సన్నిధిని—ఆ స్వామి సాక్షిగా — తానే కాకుండా, తన వంశంలో పుట్టిన ఏ ఆడకూతురైనా సరే— 'మాంగల్యం కట్టరాదు, మాగ్యత్తి చూపరాదు; విద్య నేర్చినా గజ్జెకట్టరాదు; గజ్జెకట్టినా విడవరాదు' అంటూ ఆన పెట్టింది.

"ఈ రీతి ఆన పెట్టి, అనతిప్రకుండా వుంటూ ఆ మూరజామున్నవతో పనకలన్ని అయ్యాక — నిత్యమువాసి విగా పెరిగిన చిన్నది తన జాతికి లేని రాత, తన వంశాన్ని లేని గీత, తన చేచేతిలా తెమ్మకుని అనుభవించింది.

"అది తిరిగింది రా బాబూ! ఆనాడు ఆనపెట్టిన దాని అంతరించినా, ఆ సంస్థానాలు అంతరించినా— అనాటినుండి ఈనాటి వరకూ ఈ వంశాన్ని పుట్టిన ఆడకూతుళ్ళు—తల్లిపేరు పెట్టుకోవడమే కాకుండా —యథాతథంగా కొనసాగకపోయినా ఏదో ఒక రూపంతో ఆ ఆనని పాటిస్తూ ఉభయసంజలలో ఆ తల్లిని గుర్తు తెచ్చుకుంటూ వుండడం ఆచారమైంది.

"ఆ తల్లి పేరు పెట్టుకుని పుట్టిన సుందరి సంజ విడిచి పాడడంలో గల విశేషం ఇదే. అయితే చిన్న విన్నపం :

"కొంగుపట్టిన కాంత జీవితానికి భంగం లేకుండా—చెంగుచేరిన కాంతం జీవితానికి శాంతం కలిగేలాగను వుండగలందులకు హామీ ఇస్తే—అనుజ్ఞ ఇస్తే కంకణాల సంబరానికి ముహూర్తం మేమ్మాటు చేయిస్తాను" అంటూ ఆ అవ్వ చేతులు జోడించి పలికింది.

అవ్వ చెప్పిన కథంతా విని, ఆనిమూటలాలకించిన నేను. ఆ దివ్యసౌధంలో, దేవతామూర్తుల ఎదుట చెయ్యెత్తి మొక్కడం మినహా పన్నెత్తి పలకలేకపోయేను.